06ATP27_06ATP27.qxd 09-10-2025 PM 10:24 Page 1



## అంతర్జాతీయ బాలికల దినోత్సవానికి ఎమ్మెల్యే పరిటాల సునీతని ఆహ్వానించిన సిడిపిఓ



ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే పరిటాల సునీతకు అందజేస్తున్న సిడిపిఓ

చెన్నేకొత్తపల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త

మండల కేంద్రమైన, చెన్నేకొత్తపల్లి మోడల్ స్కూల్ లో శుక్రవారం నిర్వహిస్తున్న అంతర్జాతీయ బాలికల దినోత్సవం కార్యక్రమానికి రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీతకి చెన్నేకొత్తపల్లి సిడిపిఓ ఆహ్వా పత్రిక అందించారు. చెన్నేకొత్తపల్లి లోని మోడల్ స్కూల్లో జరుగు అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి ఆహ్వానించినట్లు చెన్నేకొత్తపల్లి సీడీపీఓ తెలియజేశారు.

## నూతన పోలీస్‌స్టేషన్ భవనానికి సహకరిస్తా - ఎస్పీ సతీష్‌కుమార్

అగళి, అక్టోబర్ 9 ప్రభాతవార్త





పోలీస్‌స్టేషన్ భవనాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ, డిఎస్పీ

అగళి పోలీస్ స్టేషన్ నూతన నవాకరిస్తానని ఎస్పీ సతీష్‌కుమార్ విలేకర్లు అడిగిన ప్రశ్నలకు స్పందించి సమాధానం ఇచ్చారు. పోలీస్‌స్టేషన్‌లో సిబ్బంది కొరత ఉన్న విషయాన్ని ఎస్పీ దృష్టికి తీసుకుపోగా సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం మడకశిర, అమరాపురం, గుడిబండ, అగళి పోలీస్‌స్టేషన్లను తనిఖీచేసినట్లు తెలిపారు. అగళిమండలం కర్ణాటక సరిహద్దు లో ఉందని, ఇక్కడ ప్రశాంతత ఎక్కువని వారు తెలిపారు. పోలీస్‌స్టేషన్ అంతా కలియ తిరిగారు. వీరి వెంట డిఎస్పీ నరసింగప్ప, సిఐ రాజ్‌కుమార్, ఎస్ఐ వీరేష్, ఏఎస్ఐలు శ్రీరాములు, బషీర్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## త్వరితగతిన ఈక్రాప్ బుకింగ్ పూర్తి చేయండి

బత్తలపల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త



పంట కూత ప్రయోగాలను పరిశీలిస్తున్న ఆర్డీవో మహేష్

ఖరీఫ్ సీజన్ లో సాగు చేసిన పంటలకు త్వరితగతిన ఈక్రాప్ బుకింగ్ పూర్తి చేయాలని వ్యవసాయాధికారుల కు, రెవెన్యూ సిబ్బందిని ధర్మవరం ఆర్డీఓ మహేష్ ఆదేశించారు. గురువారం మండలంలోని గంటాపురం గ్రామంలో ఈ క్రాప్ నమోదును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా బత్తలపల్లి మండలంలో ఈక్రాప్ నమోదును వ్యవసాయా ధికారి ఓబిరెడ్డిని అడిగి తెలుసుకున్నారు. గంటాపురం గ్రామంలోని సర్వే నెంబర్ 57712 ఆరవేటి లక్ష్మీనారాయణ సాగు చేసిన వేరుశనగ పంటను పరిశీలించారు. సాగు చేసిన పంట వివరాలను రైతును అడిగి తెలుసుకున్నా రు. పంట విత్తిన తేదీ? సర్వే నెంబర్, విస్తీర్ణం సరిగా నమోదు చేశారా? లేదా? అని తనిఖీ చేశారు. రైతులు తమ పంటను ఈక్రాప్ బుకింగ్ చేసుకో వాలని వివరించారు. ఏ పంట అయితే సాగు చేశారో అదే పంటను నమోదు చేయించుకోవాలని సూచించారు. వ్యవసాయాధికారులు. రెవెన్యూ సిబ్బంది సైతం క్షేత్రస్థాయిలోకి వెళ్లి పంటలను పరిశీలించి ఈక్రాప్ బుకింగ్ చేయాలని ఆదేశించారు. అది కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ సహాయ సంచాలకులు లక్ష్మానాయక్, బత్తలపల్లి తహసీల్దార్. స్వర్ణలత, వ్యవసాయాధికారి ఓబిరెడ్డి, ఏఈఓ శ్రీనివాసులు, రైతు సేవ కేంద్రం అసిస్టెంట్ఓయిలమ్మ, విఆర్ఎ నరసింహులు, రైతులు పాల్గొన్నారు.

## విఆర్‌కు అర్బన్ సీఐ,నగేష్ బాబు

మడకశిర టౌన్ అక్టోబర్ 9 ప్రభాతవార్త



వీఆర్ కు మడకశిర అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ సీఐ నగేష్ బాబు.

మడకశిర అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ సీఐ నగేష్ బాబు ను వీఆర్ కు పంపుతూ పోలీస్ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. సీఐ నగేష్ పై పలు ఆరోపణలు రావడంతో ఉన్నత అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.ఇతని స్థానంలో నూతన సీఐగా జీవి, సుబ్రహ్మణ్యం ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. రేపో మాపో నూతన సీఐ బాధ్యతలు స్వీకరించనున్నట్లు స్థానిక పోలీసులు తెలిపారు.

## వర్షపు నీరు నిల్వ ఉండకుండా శాశ్వత పరిష్కారం చూపాలి-సీపీఐ

బత్తలపల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త



కాలనీలో నిల్వ ఉన్న వర్షపు నీటిలో సీపీఐ నాయకులు

మండలంలోని సంజీవపురం ఎస్సీ కాలనీలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా శాశ్వత పరిష్కారం చూపాలని, లేనిపక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆ పార్టీ ధర్మవరం నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు అధికారులను హెచ్చరించారు. గురువారం సంజీవపురం గ్రామానికి చేరుకుని కాలనీ వాసులతో సీపీఐ నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బుధవారం రాత్రి కురిసిన వర్షానికి నీరు నిల్వ ఉండి దాదాపు 30 కుటుంబాలకు చెందిన వారి బియ్యం, బేడలు, టీవీ తదితర వస్తువులన్నీ తడిసి ముద్దయ్యాయని కాలనీవాసులు వివరించారు. జాతీయ రహదారి పనులు జరుగుతున్న సమయంలోనే తమకు తీవ్ర అన్యాయం జరిగిందని వివరించారు. పలు సార్లు రాస్తారోకోలు, ఎంపీడీఓలు దృష్టికి, ఆర్డీలు దృష్టికి తీసుకువచ్చినా వారు మారుతున్నారే తప్పా, మాతల రాతలు మాత్రం మారడంలేదని వారికి విన్నవించుకున్నారు. కాలనీలో దుర్గమ్మ ఆలయాన్ని నిర్మించుకుంటే అక్కడ నీరు నిల్వ ఉండి పూజలు చేయడానికి సైతం ఇబ్బందికరంగా మారిందన్నారు. నీరు నిల్వ ఉండడం వల్ల ఆలయం. ఇల్లు పగులు. వస్తున్నాయన్నారు. ఇందుకు స్పందించిన సీపీఐ నాయకులు ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా సమస్య పరిష్కారం కొరకు ఆందోళనలు చేయడానికి కూడా వెనుకాడదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, కమతం కాటమయ్య, సీపీఐ మండల కార్యదర్శి బండల వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా: గౌరవాధ్యక్షులు కళ్లాయప్పు, మండల సహాయ కార్యదర్శులు ఓబులేసు, గుండాల ఓబులేసు, దేవబ్రహ్మా, ధర్మవరం పట్టణ కార్యదర్శి పూల రవికుమార్. ఎర్రంశెట్టి రమణ, చేనేత నాయకుడు గుర్రం వెంకటనారాయణ, సాకే భాగ్యమ్మ, లగ్గేరి కుమారి. సాకే లక్ష్మీదేవి. సాకే నారాయణమ్మ. సాకే లక్ష్మీనారాయణమ్మ, కాగోల్ల ఈశ్వరయ్య, రాఘవంపల్లి లక్ష్మిదేవి, సారే వరలక్ష్మి, సారే సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికలపై ప్రత్యేక దృష్టి పెట్టండి

### జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఆదేశం

అమరాపురం అక్టోబర్ 9 ప్రభాతవార్త

రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రత్యేక దృష్టి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా కృషి చేయాలని సత్య సాయిజిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ స్థానిక పోలీసులకు ఆదేశించారు. పెనుగొండ డిఎస్పి నరసింగప్ప, మడకశిర రూరల్ సీఐ రాజకుమార్ సమక్షంలో స్థానిక అమరాపురం పోలీస్ స్టేషన్ ను ఎస్పీ సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ నిన్న రాత్రి కురిసిన వర్షానికి పై కప్పు పూర్తిగా కారడం ద్వారా ఎస్పీ పోలీస్ స్టేషన్ భవన పరిస్థితిని గమనించి తక్షణం పైకప్పు మరమ్మత్తుకు అధికారుల ను ఆదేశించారు. కర్ణాటక బార్డర్ పోలీస్ స్టేషన్ కాబట్టి పోలీస్ వాహనం పూర్తిగా కాలం చెల్లిపోవడంతో ప్రత్యేక వాహనాన్ని పోలీస్ స్టేషన్కు అందించడానికి జిల్లా ఎస్పీ సానుకూలంగా స్పందించారు. శాంతిభద్రతలపై ప్రత్యేక నిఘా పెట్టడంతో పాటు అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అమలాపురం ఎస్సై ఇషాక్ బాషా, ఏఎస్ఐలు రామాంజనేయులు, రమణ, పోలీసులు శ్రీనాథ్, రమేష్, శ్రీ రంగప్ప, లింగరాజు తదితరులు పాల్గొన్నారు

## జీఎస్టీ పై ప్రజలకు అవగాహన సదస్సు

మడకశిర టౌన్ అక్టోబర్ 9 ప్రభాతవార్త.



జీఎస్టీ పై వైద్యశాఖ, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి అవగాహన ర్యాలీ చేస్తున్న దృశ్యం..

జీఎస్టీ పన్నుల తగ్గింపు పై మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పట్టణంలో గురువారం వైద్య శాఖ సిబ్బందితో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం అమరాపురం బస్టాండ్ సమీపంలో ఉన్నటువంటి మెడికల్ షాపులు, తదితర షాపుల దగ్గర వెళ్ళి సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ప్రజలకు అవగాహన కల్పించారు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ: జీఎస్టీ సంస్కరణలు దేశ చరిత్రలో నూతన అధ్యాయంగా మిగిలిపోతుందన్నారు. నాలుగు స్లాబులుగా ఉండే జిఎస్టిని కేంద్రం రెండు స్లాబులుగా సంస్కరించిందని, నిత్యవసర వస్తువులు,మందులపై జీరో శాతం జిఎస్టి అమల్లోకి తెచ్చిందన్నారు. రైతులకు మేలు చేసే పరికరాలపై 8 నుంచి 5 శాతానికి తగ్గించారన్నారు. సులభతరమైన జీఎస్టీ వ్యాపారులకుఅమ్మకాలపెరుగుదల,వ్యవసాయ యంత్రాలపై 12 శాతం ఉన్న జీఎస్టీ ను 5 శాతానికి తగ్గించడం, ఎన్డీఏ, కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ గిఫ్ట్ గా అభివర్ణించారు. ఆంధ్రప్రదేశ్ లో డబుల్ ఇంజన్ సర్కార్ డబల్ బెనిఫిట్స్ కల్పించిందన్నారు. ఎం ఎస్ ఎం లపై ఉన్న 28 శాతాన్ని 12 శాతానికి తగ్గించి మేలు చేశారన్నారు. చిరు వ్యాపారులకు, వ్యవసాయ, విద్యా రంగాలకు మేలు జరిగేలా జిఎస్టి తగ్గించారని ,మనం తయారు చేసిన వస్తువులు మనమే కొనుక్కునే విధంగా ఉండాలని, దీని ద్వారా ఆర్థిక వ్యవస్థ బలపడుతుందన్నారు. దీనివల్ల రాష్ట్ర ప్రజలకు రూ. 8 వేల కోట్లు ప్రయోజనం చేకూరనుందని వివరించారు. రాష్ట్రంలో సుమారు 60 వేల సమావేశాలు నిర్వహించి, 1.60 కోట్ల కుటుంబాలను కలిసి జీఎస్టీ ప్రయోజనాలు వివరించేలా కార్యాచరణ ప్రభుత్వం రూపొందించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో మంజువాణి, మెడికల్ ఆఫీసర్ శశిరేఖ, మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు, మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ భక్తర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి, వైద్యశాఖ సిబ్బంది, ఆశా వర్కర్లు, మెడికల్ షాపుల యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామిపై అసత్య ప్రచారం మానుకోండి

అమరాపురం అక్టోబర్ 9 ప్రభాతవార్త

మడకశిర మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి పై కొందరు వైకాపా నాయకులు అసత్య ప్రచారాన్ని చేస్తున్నారని దీని తక్షణ మానుకోవాలని డాక్టర్ తిప్పేస్వామి వైకాపాపార్టీ లో బలమైన నాయకుడని సీనియర్ నాయకులు మాజీ పిఎసిఎస్ అధ్యక్షుడు చిక్కన్న, శివకుమార్, రంగస్వామి, సోమశేఖర్ గౌడ్ , వీరాపురం తిమ్మన్న లుపేర్కొన్నారు. వైకాపా అధినేత మజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి డాక్టర్ తిప్పేస్వామి యొక్క సేవలు పార్టీకి అవసరం అన్న ఉద్దేశంతోనే సి ఈ సిసభ్యుడిగా నియమకం చేయడం జరిగిందన్నారు. పార్టీ అధికారం కోల్పోయి దాదాపు 18 నెలల తర్వాత ముఖ్యంగా వైకాపా పార్టీ అధినాయకత్వం మాజీ ఎమ్మెల్యేడాక్టర్ తిప్పేస్వామికి పార్టీలో పదవి కేటాయించిన అనంతరం ఇలాంటి అసత్య ఆరోపణలు బహిర్గతం చేయడం చాలా విడ్డూరంగా ఉందని ఇలా చేయడం ద్వారా పార్టీకి తీవ్ర నష్టం కలుగుతుందని దీన్ని ఇప్పటికైనా ఇలాంటి అసత్య ఆరోపణలను మానుకోవాలని వారు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు హనుమంతప్ప, రామంజప్ప తదితరులు పాల్గొన్నారు

## స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డిని అభినందించిన ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్ రెడ్డి

తాడిమర్రి అక్టోబర్ 9 (ప్రభాతవార్త)



తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డిని పూలమాలతో సత్కరిస్తున్న ఎంపీపీ భువనేశ్వర్ రెడ్డి

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు గౌరవం లభిస్తుందని ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్ రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. గురువారం స్టేట్ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గా ఎన్నికైన తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషిచేసిన తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డి ని రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబరు గా నియమించడం శుభ పరిణామం అని ఆయన నియామకం పార్టీలో నూతన ఉత్సాహాన్ని నింపిందని అన్నారు. ఈ సందర్భంగా స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నాయకులు కార్యకర్తల సహాయ సహకారాలతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తెచ్చేందుకు అహర్నిశలు కృషి చేస్తానని వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటేనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు తాడిమర్రి మనోజ్ కుమార్ రెడ్డి, మండల కన్వీనర్ ఆర్వేటి రామాంజనేయులు, ఆల్లే సాయినాథ్ రెడ్డి, ఎంపీటీసీ లక్ష్మన్న, బాస్వంత్ రెడ్డి, మదమంచి మల్లికార్జున నాయుడు, శివానందరెడ్డి, నిడిగిల్లు లక్ష్మీనరసింహ,రమణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుకు సహకరిస్తాం

గుత్తి, అక్టోబర్ 9 ప్రభాతవార్త



పాఠశాలను సందర్శించిన దృశ్యం

గ్రామీణ ప్రాంత విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా తమ సహకారం అందిస్తామని వ్యాప్టెక్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ న్యూ బోర్న్ డీన్ పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. గతంలో కంపెనీ తరఫున విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం నిమిత్తం 50 కంప్యూటర్లను పంపిణీ చేశారు. ఈ నేపథ్యంలో ఆయన పాఠశాలలోని కంప్యూటర్ ల్యాబ్‌ను సందర్శించారు. కంప్యూటర్ల వినియోగం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సుంకన్న, ఉపాధ్యాయులు రాధిక, రాజేశ్వరి, రజినిష్, ఫ్లైట్ సర్వీస్ లీడర్ రాజు కాంబో, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషను తనిఖీ చేసిన ఎస్పీ

మడకశిర టౌన్ అక్టోబర్ 9 ప్రభాతవార్త



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

మడకశిర పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ను గురువారం సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్, సతీష్ కుమార్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకర్ల సమావేశంలో ఎస్పీ, ఎస్,సతీష్ కుమార్ మాట్లాడుతూ :హైవే రహదారి వెంబడి ఎలాంటి అక్రమ రవాణాకు తావు లేకుండా నిరంతరం నిఘా వ్యవస్థను కట్టుదిట్టం చేసి అడ్డువేయాలని అందులో భాగంగా అసాంఘిక కార్యకలాపాలు, గ్యాంబ్లింగ్ ,గంజాయి అమ్మకాలు వంటి వాటి వల్ల ప్రజలకు ఇబ్బందిప్రజలు లేకుండా చేయాలని, గ్రామస్థాయిలో సభలు ఏర్పాటు చేసి ప్రజలు తగాదాలు లేకుండా అరికట్టాలని, సైబర్ నేరాలు, ఫేక్ లోన్ యాప్ ల గురించి ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించి సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయాలనీ, మహిళలు , వద్దులు చిన్నపిల్లల సంబంధించిన ఫిర్యాదులకు పోలీస్ స్టేషన్ అండగా ఉండి సత్వరం పరిష్కరించాలని ఆయన సూచించాడు, పోలీస్ స్టేషన్ సిబ్బంది యొక్క పనితీరు, కేసుల డైరీ, తనిఖీ చేసి, మహిళలకు సంబంధించిన నేరాలు పట్ల వెంటనే స్పందించి బాధ్యతలు కి సరైన న్యాయం చేయాలని, దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న కేసులు సకాలంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి పూర్తి చేయాలని సూచించడం జరిగినది, ఈకార్యక్రమంలో ఆయనవెంట పెనుగొండ డీఎస్పీ, నర్సింగప్ప, రూరల్ సీఐ రాజకుమార్, అర్బన్ సీఐ నగేష్,సిబ్బంది పాల్గొన్నారు.

## జీఎస్టీ 2.0 సంస్కరణలతో అన్నివర్గాల ప్రజలకు ప్రయోజనం

### -అవగాహన ర్యాలీలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినారాయణ

### -అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిలో భారీ మానవహారం



జీఎస్టీ అవగాహన ర్యాలీను ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినారాయణ

ఉరవకొండ, అక్టోబర్ 9 ప్రభాతవార్త

కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం చేపట్టిన జీఎస్టీ 2.0 సంస్కరణలతో దేశంలోని అన్నివర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరుతోందని ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినారాయణ అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం కళాశాల వాణిజ్య, కంప్యూటర్, అర్థశాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ అవగాహన ర్యాలీ జరుగగా ప్రిన్సిపాల్



జాతీయ రహదారిలో మానవ హారం నిర్వహించిన దృశ్యం

పాల్గొన్నారు. ర్యాలీ కళాశాల నుండి ప్రధాన రోడ్డు గుండా పట్టణంలో కొనసాగింది. స్థానిక బైపాస్ అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిలో వందలాది మంది విద్యార్థులతో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినారాయణ మాట్లాడుతూ గత నెల 22వ తేదీ నుండి జీఎస్టీ కొత్త స్లాబ్‌లు పన్నుల తగ్గింపులు అమలులోకి వచ్చాయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎం.సిరాజ్ అలీఖాన్, డా॥జి.అయ్యన్న, డా॥బి.వెంకటరాముడు, డా॥జె.కృష్ణవేణి, ఎం.పరమేష్, కె.ఆంజినేయులు, డా॥పి.రమేష్‌బాబు, పి.ప్రభాకర్, బి.రామాంజినేయులు, జె.నాగేంద్రరెడ్డి, నాగేంద్ర, పి.ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో శారీరక దృఢత్వం, మానసిక ఆరోగ్యం

### -క్లస్టర్ ఆఫ్ బ్లాక్ స్పోర్ట్స్ మీట్‌లో ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినారాయణ

ఉరవకొండ, అక్టోబర్ 9 ప్రభాతవార్త



పరుగు పందెంలో పాల్గొన్న విద్యార్థినులు

క్రీడలతో శారీరక దృఢత్వంతోపాటు మానసిక ఆరోగ్యం లభిస్తుందని ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినారాయణ అన్నారు. ఉరవకొండ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వశాఖ, మేరా యువ భారత్ అనంతపురం ఆధ్వర్యంలో రెండు రోజులపాటు జరిగిన క్లస్టర్ ఆఫ్ బ్లాక్ స్పోర్ట్స్ మీట్ పోటీలు గురువారం ముగిసాయి. విద్యార్థినీ విద్యార్థులకు వాలీబాల్, ఖోఖో, పరుగు పందెం, లాంగ్ జంప్ అంశాల్లో పోటీలు జరుగగా విద్యార్థులు ఆసక్తికరంగా కొనసాగింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన



వాలీబాల్ ఆడుతున్న విద్యార్థులు

ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినారాయణ, రాష్ట్రపతి అవార్డు గ్రహీత కె.జయ మారుతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా॥బి.వెంకటరాముడు, స్పోర్ట్స్ ఇంచార్జ్ ఎస్.నారాయణస్వామి, కంప్యూటర్ అప్లికేషన్ అధ్యాపకులు ఎం.సుధాకర్, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ బి.ప్రశాంత్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు కప్పులు, మెడల్స్, సర్టిఫికేట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు సొంతమవుతుందన్నారు. నేడు విద్యార్థులు, యువజనులు మొబైల్ ఫోన్లు, సామాజిక మాధ్యమాలకు అలవాటుపడి శారీరక శ్రమకు దూరమవుతున్నారని రోజూ కొంత సమయాన్ని క్రీడలకు కేటాయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విజన్ యూత్ అసోసియేషన్ సభ్యులు పి.గోపి. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మైనార్టీలకు ఖతర్లో హోమ్ కేర్ నర్స్ ఉద్యోగ అవకాశాలు

శ్రీ సత్య సాయి జిల్లా (వైద్యము) అక్టోబర్ 9 ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్, ఉమ్మడి అనంతపురం జిల్లా మైనార్టీ అభ్యర్థుల కోసం ఖతార్ దేశంలోని హాస్పిటల్స్‌లో హోమ్ కేర్ నర్స్ ఉద్యోగాల భర్తీకి అవకాశాలు కల్పిస్తోందని ఉమ్మడి అనంతపురం జిల్లా మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ కార్యనిర్వహణాధికారి పి. జగన్ మోహన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో విదేశీ ఉపాధి అవకాశాల కింద ఈ నియామకాలు జరుగుతున్నాయని చెప్పారు.అర్హతలు అభ్యర్థుల వయస్సు 21 నుండి 40 సంవత్సరాల మధ్య ఉండాలి.బి.ఎస్.సి, జి.ఎన్.ఎం నర్సింగ్ పూర్తి చేసి ఉండాలి.కనీసం 2 సంవత్సరాల అనుభవం ఉండాలి.ఆధార్ కార్డు తప్పనిసరిగా ఉండాలి. ఇంటర్వ్యూలు ఈనెల 12న అనంతపురం కలెక్టరేట్ కాంపౌండ్‌లో నిర్వహించబడనున్నాయి. ఆసక్తి గల అభ్యర్థులు ముందుగానే తమ వివరాలు అందజేయవచ్చు.మరిన్ని వివరాలకు నంబర్లు కు 9849901138, 9949910415,9160776077 సంప్రదించవలెనని తెలిపారు.

## నేడు జిల్లాలోని 4 ఆసుపత్రులలో వికలాంగుల వికలత్వ పునః పరిశీలన పరీక్షలు

### ఇకపై ప్రతివారం బుధ, గురు, శుక్రవారాలలో మూడు రోజులపాటు పరిశీలన

### నోటీసులు జారీ చేయబడిన 5207 మంది వికలాంగులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్

శ్రీ సత్య సాయి జిల్లా (వైద్యము)అక్టోబరు 9 ప్రభాతవార్త:

శ్రీ సత్య సాయి జిల్లాలో గతంలో పెన్షన్ పొందుతూ వికలత్వ పరీక్షకు హాజరై 40 శాతం కన్న తక్కువ సర్టిఫికెట్ పొంది తదుపరి రీఅసెస్మెంట్ కొరకు నమోదు చేసుకొన్న వారికి ఈ నెల 10న జిల్లాలోని 4 ఆసుపత్రులలో వికలాంగుల వికలత్వ పునః పరిశీలన పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే ఇకపై ప్రతివారంలో బుధు, గురు, శుక్రవారం లలో మూడు రోజులపాటు 4 ఆసుపత్రులలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇందులో మడకశిర, కదిరి, ధర్మవరం ఏరియా ఆసుపత్రులలో శారీరక వికలత్వం పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే హిందుపురం జిల్లా ఆసుపత్రి యందు చూపు సమస్య, వినికిడి సమస్య, బుద్ధిమాంద్యం మరియు మానసిక వికలత్వంపై పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో మొత్తం 5207 మంది పెన్షన్దారులు రీ అసెస్మెంట్ కు దరఖాస్తు చేసుకొన్నారని వీరందరికీ సచివాలయం స్థాయిలో నోటీస్ లు జారిచెయ్యడం జరిగిందన్నారు. సదరు నోటీసులు అందుకున్న వారందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## వేద ప్రజ్ఞ ను అభినంధించిన కలెక్టర్

గోరంట్ల అక్టోబర్ 09 ప్రభాతవార్త



విద్యార్థిని అభినంధించిన కలెక్టర్

ప్రపంచ బాలిక దినోత్సవం సందర్భంగా గోరంట్ల బాలుర పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు విద్యార్థినులను మంత్రి సవితమ్మ జిల్లా కలెక్టర్ అభినందించారు. బుధవారం బాలుర పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో బాలికా సంరక్షణ చట్టాలు, తదితర అంశాల పైన అవగాహన అనంతరం విద్యార్థులతో సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. అందులో ఉదయ్ కిరణ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థిని వేద ప్రజ్ఞ ,నృత్య ప్రదర్శన, గోరంట్ల బాలికల ఉన్నత పాఠశాల శ్వేత, గీతా లాపన, వర్ధిని ,ఉపన్యాసం సభికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ తరుణంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, జిల్లా కలెక్టర్ విద్యార్థులను శాలవుతో సన్మానించి అభినందించారు. బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలని, ఎలాంటి సమస్యలు ఎదురైన వాటిని ఎదుర్కొని నిలవాలని ఆకాంక్షించారు . ఈ సందర్భంగా ఐసీడీఎస్ పీ డీ ప్రమీల , పంచాయతీ డిపిఓ సమత , ఐసిడిఎస్ సిడిపిఓ శాంత లక్ష్మి ,సూపర్వైజర్లు, ప్రజా ప్రతినిధులు, మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంతర్జాతీయ బాలిక దినోత్సవం ర్యాలీ

శ్రీ సత్యసాయి జిల్లా (వైద్యుము) అక్టోబర్ 9 ప్రభాతవార్త:



బాలికల దినోత్సవ ర్యాలీని నిర్వహిస్తున్న దృశ్యం

అంతర్జాతీయ బాలికా దినోత్సవం మరియు పోషణ మాసం సందర్భంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పుట్టపర్తిలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పట్టణంలోని గణేష్ కూడలి నుంచి కలెక్టరేట్ వరకు సాగింది. ఇందులో అంగన్వాడీ కార్యకర్తలు, రెవెన్యూ సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బాలికల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు నినదించారు.ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ సుజాత మాట్లాడుతూ, "ఆడబిడ్డలే అవనికి వెలుగులు" అని పేర్కొన్నారు. సెప్టెంబరు నెలలో జన్మించిన ప్రతి ఆడబిడ్డ పేరుతో ఒక మొక్క నాటి సంరక్షించాలని సూచించారు. ఆడపిల్లలు అన్ని రంగాలలో రాణించాలని, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల శుభ్రతతో పాటు గుడ్ టచ్-బాడ్ టచ్ పై అవగాహన పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.

## లేపాక్షిలో బాలికల దినోత్సవం ర్యాలీ

లేపాక్షి, అక్టోబర్ 9 ప్రభాతవార్త





ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన లేపాక్షిలో ఎంఈఓ నాగరాజు ఆధ్వర్యంలో గురువారం అంతర్జాతీయ బాలికల దినోత్సవంపై ర్యాలీ నిర్వహించారు. ఎంఆర్‌సి కార్యాలయం నుండి నంది విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక బస్టాండ్‌లో విద్యార్థులచే మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ సమాజంలో బాలికల హక్కును కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బాల్యవివాహాలకు దూరంగా ఉండాలన్నారు. అంగన్‌వాడి కార్యకర్తలు తమ పరిధిలోని కిశోర బాలికలకు చదువు ప్రాధాన్యత సమాజంలో విలువలను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి సూపర్‌వైజర్ శ్రీలక్ష్మీ, మహిళా పోలీసులు, అంగన్‌వాడి సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ మద్యాన్ని అరికట్టాలంటూ వైసీపీ నిరసన

గుంతకల్లు, అక్టోబర్ 9 ప్రభాతవార్త

కల్తీ మద్యాన్ని అరికట్టాలని కోరుతూ గురువారం స్థానిక ఎక్సైజ్ కార్యాలయం ముందు వైసీపీ నిరసన కార్యక్రమం చేపట్టింది. కొంతమంది ప్రభుత్వ పెద్దల సహకారంతో రాష్ట్రంలో కల్తీ మద్యం విచ్చలవిడిగా విక్రయిస్తున్నారని ఆరోపించారు. మద్యంతో పాటు బెల్ట్ షాపులు కూడా సందు సందుకు ఏర్పాటు చేశారన్నారు. సమయంతో సంబంధం లేకుండా రాత్రింబవళ్లు బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. గత ఐదు రోజుల క్రితం పట్టణంలోని మద్యం దుకాణంలో కల్తీ మద్యం తాగి ఓ వ్యక్తి మృతి చెందడం జరిగిందని గుర్తు చేశారు. మృతి చెందిన కుటుంబానికి ప్రభుత్వం 10 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎక్సైజ్ అధికారుల అండదండలతోనే కల్తీ మద్యం, బెల్ట్ షాపులు యధేచ్చగా నిర్వహిస్తున్నారని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జింకల రామాంజనేయులు, పట్టణ అధ్యక్షుడు ఖలీల్, మండల కన్వీనర్ రాము, కౌన్సిలర్లు లింగన్న, సుమో బాష, నాయకులు రంగనాయకులు, జయరామిరెడ్డి, గోవింద్‌నాయక్, అబ్దుల్‌బాసిద్, వంశీయాదవ్, తదితరులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తంచేస్తున్న వైఎస్ఆర్‌సిపి నాయకులు

09ATP27_09ATP27.qxd 09-10-2025 PM 10:25 Page 1



## నేడు ఎంపీ,ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ అమరాపురం రాక

**అమరాపురం అక్టోబర్ 9 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన అమరాపురం నందు స్మృతి వనం భూమి పూజ, మరియు అమరాపురం బస్టాండ్ ఎంపీ నిధులతో సిసి రోడ్ల నిర్మాణం కార్యక్రమాలకు భూమి పూజ కార్యక్రమంలోనేడు అనగా శుక్రవారం హిందూపురం ఎంపీ బి కే పార్థసారథి, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్నట్లు అమరాపురం మండల టిడిపి కన్వీనర్ కృష్ణమూర్తి, పిఎసిఎస్ అధ్యక్షుడు గణేష్, ప్రధాన కార్యదర్శి నాగరాజు, మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్, మాజీకన్వీనర్స్ శివరుద్రప్ప, మండల క్లస్టర్ కన్వీనర్ నవీన్ కుమార్, కృష్ణమూర్తి,కో కన్వీనర్లు మంజు తారక్, చెన్నప్ప, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు రఘు, యువ నాయకుడు నాగోనపల్లి మంజునాథ్ లు తెలిపారు. కావున మండలంలోని కూటమి నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. బస్టాండ్ ఆవరణంలో ప్రత్యేక బహిరంగసమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు.

## ఓబుళాపురంలో పంటకోత ప్రయోగం

**బత్తలపల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త**



ఓబుళాపురంలో పంటకోత ప్రయోగాలను నిర్వహిస్తున్న అధికారులు

ఖరీఫ్ సీజన్ లో వర్షాధార పంటగా మండలంలో సాగు చేసిన వేరుశనగ పంటలో పంటల దిగుబడి అంచనా. కొరకు అధికారులు పంట కోత ప్రయోగాలు నిర్వహించారు. గురువారం మండలంలోని ఓబుళాపురం గ్రామంలో సర్వే నెంబర్ 634 ఎలో టి. ఆదినారాయణ సాగు చేసిన వేరుశనగ పంటలో 55 మీటర్ల కొలతలు పంటకోత ప్రయోగాలను అధికారులు నిర్వహించారు. ఇందులో 3 కేజీల 340 గ్రాములు దిగుబడి వచ్చినట్లు తెలిపారు. ఈ పంటకోత ప్రయోగాలను వ్యవసాయాధికారి ఓబిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. బత్తలపల్లి ఏఎస్ డాక్టర్ కెఎస్ లక్ష్మీనరసింహశర్మ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో వీఏఏ కె.నాగార్జున, ఏఈఓ శ్రీనివాసులు. పలువురు రైతులు పాల్గొన్నారు.

## అసంపూర్తిగా డ్రైనేజీ నిర్మించి దోమలకు ఆవాసంగా మార్చారు..!

**- బీసీ హాస్టల్ నుండి సెలూన్ వరకు డ్రైనేజీ నిర్మించి వదిలేయడంతో ఇబ్బందులు- మేజర్ పంచాయతీ అధికారులు స్పందించాలంటున్న స్థానిక ప్రజలు, వ్యాపారులు**

**ఉరవకొండ, అక్టోబర్ 9 ప్రభాతవార్త**



సెలూన్ వరకు మాత్రమే డ్రైనేజీ నిర్మించి వదిలేయడంతో మురుగు పేరుకు పోయిన దృశ్యం

అసంపూర్తిగా డ్రైనేజీను నిర్మించి వదిలేసిన ఫలితంగా కాలువలో మురుగు ముందుకు పారేందుకు వీలులేక దోమలు విపరీతంగా పెరిగిపోయి స్థానిక ప్రజలు, వ్యాపారులు అవస్థలు పడుతున్నారు. ఇటీవలి కాలంలో ఇందిరానగర్ చివరి లైన్ పక్కనగల బీసీ హాస్టల్ ముందు వైపు నుండి నూతన డ్రైనేజీ నిర్మాణం చేపట్టి యోశ్వికాన్ ఇరాని ఛాయ్ సెంటల్ ముందు సెలూన్ షాపు వరకు నిర్మించి అర్ధాంతరంగా వదిలేశారు. మరో 10 మీటర్లు డ్రేనేజీను నిర్మించి ప్రధాన రహదారికి పక్కనగల ప్రధాన డ్రైనేజీలోకి కలిపే అవకాశం ఉన్నా పట్టించుకోకుండా ఇష్టారాజ్యంగా డ్రైనేజీను నిర్మించడంతో మురుగు పారేందుకు వీలులేక డ్రైనేజీ నిండిపోయి దోమల వ్యాప్తి అధికమైందని స్థానికులు వాపోతున్నారు. నూతన డ్రైనేజీ నిర్మాణంవల్ల మంచి జరుగకపోగా మరింత ఇబ్బందులు పడాల్సి వస్తోందని మేజర్ గ్రామపంచాయతీ వెంటనేస్పందించి అసంపూర్తిగా నిర్మించిన డ్రైనేజీను పూర్తీ చేసి ఇబ్బందులను దూరం చేయాలని స్థానిక ప్రజలు, వ్యాపార సముదాయాల నిర్వాహకులు కోరుతున్నారు.

## జీఎస్టీ 2.0పై ప్రభుత్వాసుపత్రి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ

**-ఆరోగ్య రంగానికి 18శాతం ఉన్న జీఎస్టీ పూర్తిగా తొలగింపు**




ఉరవకొండ ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో జరిగిన సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ అవగాహన ర్యాలీ

**ఉరవకొండ, అక్టోబర్ 9 ప్రభాతవార్త**

కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేస్తున్న జీఎస్టీ 2.0 సంస్కరణలపై గురువారం ఉరవకొండ ప్రభుత్వాసుపత్రి, కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ జరిగింది. స్థానిక ప్రభుత్వాసుపత్రి నుండి జరిగిన ర్యాలీలో ఇంచార్జ్ ఎంపీడీవో శంకర్, ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ వెంకటస్వామి చౌదరి, ఇతర వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యం, బీమా రంగాలపై ఇదివరకు 18శాతం జీఎస్టీ ఉండగా నూతన సంస్కరణల ద్వారా జీఎస్టీ భారాన్ని పూర్తిగా తొలగించడం జరిగిందని వివరించారు. దీంతో మందులు, ఇతరత్రా ధరలు గణనీయంగా తగ్గి అన్నివర్గాల ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతోందన్నారు. పేద, మధ్య తరగతి వర్గాలకు చెందిన ప్రతి కుటుంబానికి 15వేల రూపాయల వరకు ఆదాఅవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కలేకుర్తిజయరాం రెడ్డి ని పరామర్శించిన మెట్టు విశ్వనాథ్ రెడ్డి



వైసీపీ నాయకున్ని పరామర్శించిన మెట్టు

**కనేకల్లు అక్టోబర్ 09 ప్రభాతవార్త**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏ వన్ కాంట్రాక్టర్ కలేకుర్తి జయరాం రెడ్డి బెంగళూరులో హాట్ ఆపరేషన్ చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొన్న వైఎస్ఆర్సిపి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాయదుర్గ నియోజవర్గం సామాన్య కర్త మెట్టు గోవిందరెడ్డి తనయుడు మెట్టు విశ్వనాథ్ రెడ్డి హాస్పిటల్ వద్దకు చేరుకొని జయరాం రెడ్డి ని పరామర్శించి డాక్టర్ గారి సూచనల మేరకు,ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోని, మీరు త్వరగా కోలుకోవాలని, పార్టీ, మరియు మా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, అధైర్యాపడకుండా, ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటిస్తూ త్వరగా కోలుకోవాలని తెలియజేసారు. విశ్వనాథరెడ్డి తో పాటు జయరామ్ రెడ్డి సతీమణి రాయదుర్గం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉషారాణి ఉన్నారు .జయరాం రెడ్డి గురువారం బెంగళూరు నుండి డిశ్చార్జ్ అయి కనేకల్ పట్టణం స్వగృహానికి రానున్నారు.

## అంతర్జాతీయ బాలికా దినోత్సవంపై ర్యాలీ



ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, విద్యార్థినీలు

**రామగిరి, అక్టోబర్ 9 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన రామగిరిలో అంతర్జాతీయ బాలికా దినోత్సవంపై గురువారం ర్యాలీ నిర్వహించారు. అధికారులు, కెజిబివి, ఉన్నత పాఠశాలల, మోడల్ స్కూల్ విద్యార్థినీలతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మావన హారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ ర్యాలీలో ఆడపిల్లను పుట్టనిద్దాం.. వారికి భద్రత నిద్దాం.. ఆడపిల్లలను రక్షిద్దాం..చదివిద్దాం.. బేటీ బచావో బేటీ పడావో అంటూ ర్యాలీ నిర్వహించారు. ఆడపిల్లల భవిష్యత్తు, సంరక్షణ గురించి మాట్లాడుతూ.. బాల్య వివాహాలు అరికట్టాల్సిన వాటిపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాసులు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లతాకిరణ్, కెజిబివి ఎస్ఓ సౌమ్యలత, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## తగ్గిన జీఎస్టీ ధరల ప్రకారమే వస్తువులు కొనుగోళ్లు చేయండి

**- పేరూరు గ్రామ ప్రజలకు ఎమ్మెల్యే పరిటాల సునీత అవగాహన**
**- జీఎస్టీ ధరల తగ్గింపుతో అన్ని వర్గాలకు మేలు జరుగుతోందన్న సునీత**
**- మాదాపురంలో పలువురు టీడీపీ నాయకుల కుటుంబాలకు పరామర్శ**

**రామగిరి, అక్టోబర్ 9 ప్రభాతవార్త**




సూపర్ జీఎస్టీ సూపర్ సేవ్‌తో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ప్రభుత్వం తాజాగా తగ్గించిన జీఎస్టీ ధరల ప్రకారమే వస్తువులు కొనుగోలు చేయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. రామగిరి మండలం పేరూరు గ్రామంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ఉన్న వ్యాపారులు, రైతులు, దుకాణాల వద్ద వెళ్లి జీఎస్టీ తగ్గింపుపై అవగాహన కల్పించారు. జీఎస్టీ ఎంత మేర తగ్గించారు, మీరు కొంటున్న వాటిపై ప్రస్తుతం ఎంత జీఎస్టీ వేశారన్నది ఆరా తీశారు. ఎవరైనా పాత జీఎస్టీల ప్రకారం వసూళ్లు చేస్తే చర్యలు ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరూ దీనిపై అవగాహన కల్గి ఉండాలన్నారు. గతంలో నాలుగు స్లాబుల ప్రకారం జీఎస్టీ ఉండేదని, కానీ ఇప్పుడు రెండు స్లాబులకు తగ్గించారన్నారు. దీని వలన రైతాంగానికి ఎక్కువగా ప్రయోజనాలు ఉన్నాయన్నారు. రైతులు వాడే పనిముట్ల దగ్గర నుంచి యంత్రాల వరకు అన్నింటి మీద జీఎస్టీ తగ్గించారన్నారు. మరోవైపు మందులపై జీఎస్టీ భారీగా తగ్గించారన్నారు. ప్రతి దుకాణంలో తగ్గిన జీఎస్టీ ధరలు ఉంటాయని.. వీటిని గమనించి కొనుగోళ్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమం మునుపు రామగిరి మండలం మాదాపురం గ్రామానికి ఎమ్మెల్యే సునీత వెళ్లారు. గ్రామానికి చెందిన రిటైర్డ్ బీఎస్ఎన్ఎల్ అధికారి ముత్తులూరి నాగభూషణ గత మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే అదే గ్రామానికి చెందిన బోయ బ్రహ్మయ్య గత నెలలో అనారోగ్యంతో మరణించగా వారి నివాసానికి కూడా వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అధైర్యపడద్దని మీకు అండగా ఉంటామని ఎమ్మెల్యే సునీత భరోసా ఇచ్చారు.

## ఔషధాలపై తగ్గించిన జిఎస్టి బిల్లును మాత్రమే అంగీకరించాలని డిఎంహెచ్ఓ సూచన

**శ్రీ సత్య సాయి జిల్లా (వైద్యము) అక్టోబర్ 9 ప్రభాతవార్త:**



మెడికల్ దుకాణదారులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఔషధాలపై తగ్గించిన జీఎస్టీ బిల్లును మాత్రమే ప్రజలు అంగీకరించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్వో) ఫైరోజా బేగం పిలుపునిచ్చారు. పుట్టపర్తి మున్సిపల్ పరిధి ఎనుములపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో "సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్వో ఫైరోజా బేగం, ఎమ్మార్వో కళ్యాణ్ చక్రవర్తి, వైద్యాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫైరోజా బేగం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మెడికల్ డ్రగ్స్‌పై జీఎస్టీని గణనీయంగా తగ్గించడం ప్రజలకు ఉపశమనం కలిగించిందని తెలిపారు. 18శాతం నుంచి 5శాతం వరకు పన్ను తగ్గించగా, క్యాన్సర్ మందులపై జీరో శాతం జీఎస్టీ అమలు చేయడం పేదలకు ఎంతో ఊరటనిచ్చిందని పేర్కొన్నారు.మెడికల్ షాపులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ప్రజలకు తగ్గించిన జీఎస్టీ రేట్ల గురించి అవగాహన కల్పించాలని ఆమె సూచించారు.మందులు కొనేటప్పుడు వినియోగదారులు పాత పన్ను రేట్లతో కాకుండా తగ్గించిన జీఎస్టీతో బిల్లు ఇవ్వమని అడగాలని ప్రజలను కోరారు.

## కొత్తచెరువు సర్కిల్ లో మ్యాట్రిక్స్ కెమెరాలు ఏర్పాటు

**కొత్తచెరువు అక్టోబర్ 9 ప్రభాతవార్త**




సర్కిల్ నందు మాట్రిక్స్ కెమెరాలు ఏర్పాటును పరిశీలిస్తున్న సిఐ జిఎం శంకర్

శ్రీ సత్య సాయి జిల్లా కొత్తచెరువు మండలం రోజురోజుకీ రద్దీ పెరుగుతుండడంతో నెహ్రూ సర్కిల్ నందు మ్యాట్రిక్స్ కెమెరాలు గురువారం ఏర్పాటు చేయడం జరిగిందని సీఐ జిఎం శంకర్ తెలిపారు కార్పొరేట్ స్కూల్ బస్సులలో వెళ్తున్న స్కూల్ పిల్లలతో కలిసి వారికి గుడ్ టచ్ బాడ్ టచ్ మహిళలపై లైంగిక వేధింపులు తదితర అసాంఘిక కార్యకలాపాలు పై అవగాహన కల్పించారు నాలుగు రోడ్లు కూడలిలో ముఖ్యంగా ఉదయం సాయంత్రం స్కూల్ బస్సులు కియా బస్సులు తదితర వాహనాలతో. ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండటంతో ట్రాఫిక్ కంట్రోల్ చేయడం కోసం పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు పట్టణంలో పలు షాపులు ముందు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని వారికి నోటీస్ ఇవ్వడం జరిగింది.

## యువకుడు ఆత్మహత్య

**రామగిరి, అక్టోబర్ 9 ప్రభాతవార్త**

మండలంలోని పెనుబోలు గ్రామంలో యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం జరిగింది. రెండు రోజుల క్రితం పెనుబోలు గ్రామానికి చెందిన పురుషోత్తం (18) గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అయితే గడ్డి మ ందు తాగినట్టు కుటుంబ సభ్యులకు తె లియజేయకుండా వాంతులు చేసుకోవడంతో కుటుంబ సభ్యులు ధర్మవరం ఆసుపత్రికి తరలించారు. అయితే అక్కడి వైద్యులు ఏదో పురుగుల మందు తాగినట్లు అనుమానం ఉందని వెంటనే బెంగుళూరుకు తీసుకెళ్లాలని సూచించారు. అక్కడికి వెళ్లిన తర్వాత కానీ ఆ యువకుడు గడ్డి మందు తాగినట్లు బయటపడింది. అయితే ఆత్మహత్యకు గల కారణాలు ఆరాతీయగా యువకుడును బిటెక్ చదివేందుకు పంజాబ్ రాష్ట్రంలో చేర్పించగా అక్కడ ఉండలేనని చెప్పడంతో కన్యాకుమారిలో చేర్పించారు. అక్కడ కూడా ఉండలేక ఇబ్బందులు పడి పండగకు ఇంటికి వచ్చారు. సెలవులు పూర్తి కావడంతో తిరిగి వెళ్లాల్సి వస్తుందన్న ఉద్దేశ్యంతో పురుగుల మందు సేవించినట్లు తెలుస్తోంది. దీనిపై పోలీసులకు వారి కుటుంబ సభ్యులు గురువారం ఫిర్యాదు చేశారు.

## పోలీసు స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**గుడిబండ అక్టోబర్ 9 ప్రభాతవార్త**




పోలీసులతో మాట్లాడుతున్న ఎస్పీ

మండల కేంద్రంలో గుడిబండ పోలీస్ స్టేషన్ ను గురువారం ఎస్పీ సతీష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన పలు రికార్డులను పరిశీలించారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే ఎలక్షన్ లను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని,ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్సై రాజు కుళ్లయప్ప కు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి నర్సింగయ్య, సిఐ రాజ్ కుమార్,ఎఎస్ఐలు రమణ,చంద్రశేఖర్, కానిస్టేబుల్ వెంకటేష్ తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

**అగళి, అక్టోబర్ 9 ప్రభాతవార్త**



వాల్మీకి జయంతి వేడుకల్లో పాల్గొన్న నాయకులు

మండల పరిధిలోని పూలపల్లి గ్రామంలో వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. వాల్మీకి విగ్రహాన్ని వివిధ రకాల పూలతో విద్యుత్ దీపాలతో చూడ ముచ్చటగా అలంకరించారు. వాల్మీకి రామాయణం లోకానికి ఆదర్శమని, వాల్మీకి రత్నాకరుడుగా పేరుగా ఉండి ఆదర్శ వంతమైన పాలనను వాల్మీకి రామాయణంలో ఉందని ప్రపంచానికే వాల్మీకి ఆదర్శ పురుషుడని, అలాంటి వాల్మీకి జయంతిలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నామని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ తిప్పేస్వామి, సర్పంచు నరసింహమూర్తి, తెలుగుదేశం నాయకులు రమేష్, తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

## గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంఎల్ఏ సుధాకర్

**గుడిబండ అక్టోబర్ 9 ప్రభాతవార్త**



గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

మండల పరిధిలోని కొంకల్లు గ్రామానికి చెందిన పాత్రికేయుడు శివన్న గృహప్రవేశం కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఏ సుధాకర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన శివన్న,మంజుల కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు శ్రీధర్, డిప్యూటీ ఎంపిడిఓ నాగరాజు నాయక్, మండల వ్యవసాయ అధికారి వీరనరేష్, పరిపాలన అధికారి గంగాధర్, సీనియర్ పాత్రికేయులు బిహెచ్ రాయుడు, గంగాధర్, వైకాపా సమన్వయకర్త ఈరలక్కప్ప, కాంగ్రెస్ గుడిబండ,రొళ్ళ మండల అధ్యక్షులు నాగరాజు,గౌడప్ప, మాజీ ఎంపిపి ఎల్కె నరసింహప్ప, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శులు ప్రకాష్, హరీష్, దివాకర్, పాత్రికేయులు సురేష్, జగదీష్, శివరాజ్, సాగర్, సన్నతిమ్మప్ప, లింగరాజు, నరసింహరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ సెల్ జిల్లా స్థాయి సమావేశం విజయవంతం చేయండి

**గుమ్మఘట్ట అక్టోబర్ 09 ప్రభాతవార్త**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, రేపు ఉదయం 10:00 గంటలకు అనంతపురము లోని 4 వ పట్టణ పోలీస్ స్టేషన్ పక్కనున్న కన్వెన్షన్ హాల్ నందు ఎస్సీ సెల్ జిల్లా స్థాయి సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు ,మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు పార్లమెంట్ పరిశీలకులు బోరెడ్డి నరేష్ కుమార్ రెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాజీ మంత్రి సాకే శైలజనాథ్ ఎస్సీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మూరి కనకారావు అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తలు, ఎమ్మెల్సీలు మరియు ముఖ్య నాయకులు హాజరవుతారు కావున, రాయదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి సూచనల మేరకు, ఈ ముఖ్యమైన సమావేశానికి తప్పక హాజరై విజయవంతం చేయాలని వైఎస్సార్ ఎస్సీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బిటిపి గోవింద పిలుపునిచ్చారు

## గుడిబండలో ఆధార్ కేంద్రం ప్రారంభం

**గుడిబండ అక్టోబర్ 9 ప్రభాతవార్త**



ఆధార్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

మండల కేంద్రం లోని తహశీల్దారు కార్యాలయంలో ఆధార్ కేంద్రాన్ని తహశీల్దారు శ్రీధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలు ఆధార్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకో వాలని తెలిపారు.ఆధా ర్ కార్డులో మార్పులు చేర్పులు చేసుకోవడానికి మండల ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తహశీల్దారు కార్యాలయంలో ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటుచేసామని కావున ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు కళ్యాణ్ చక్రవర్తి,రీసర్వే డిప్యూటీతహశీల్దారు రాంభూపాల్ రెడ్డి,హనుమంత రాయుడు,కరినింగప్ప,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్తులు చట్ట పరిధిలోనే జీవించాలి.

**ధర్మవరం రూరల్ అక్టోబర్ 9 ప్రభాతవార్త**



గ్రామస్తులతో సమావేశం నిర్వహిస్తున్న ఎస్ఐ శ్రీనివాసులు

మండల పరిధి లోని ముచ్చురామి గ్రామంలో రూరల్ ఎస్ ఐ శ్రీనివాసులు తన సిబ్బందితో కలిసి గ్రామంలో గురువారం గ్రామసభను నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలో ముచ్చురామి గ్రామస్తులతో మాట్లాడుతూ గొడవలకు దూరంగా ఉంటూ అందరూ కలిసిమెలిసి ప్రశాంతంగా చట్ట పరిధిలో జీవించాలన్నారు. మహిళల పట్ల గౌరవంగా ప్రవర్తించాలని, పేకాటకు దూరంగా ఉండాలని, మద్యానికి బానిస కాకూడదని ఏదైనా సమస్య ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని గ్రామస్తులకు ఎస్ఐ శ్రీనివాసులు తెలియజేశారు.

## సమయ పరిమితిలోపు రి సర్వే పూర్తి చేయండి

**జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్**



సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్

**శ్రీ సత్యసాయి జిల్లా, అక్టోబర్ 9, ప్రభాతవార్త ప్రతినిధి:**

జిల్లాలో రీసర్వే పనులను సమయ పరిమితి లో పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ సంబంధిత రి సర్వే శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో రీసర్వే అంశాలపై సర్వే శాఖ అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రీ సర్వే కార్యక్రమాల పురోగతిపై స్పష్టమైన సూచనలు జారీ చేశారు.ఫేజ్2 రీసర్వే, ఎఫ్ పి ఓ ఎల్



హాజరైన సంబంధిత శాఖల అధికారులు

ఆర్ పనులను నిర్దేశిత సమయపరిమితిలో పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే ఫేజ్3 రీసర్వేకు సంబంధించిన సరైన మార్గదర్శకాలు జారీ జేయబడ్డాయని, అధికారులు వాటిని ఖచ్చితంగా పాటిస్తూ కార్యాచరణ అమలును చేపట్టాలని సూచించారు. రీసర్వే పనుల్లో ఏ విధమైన నిర్లక్ష్యం చోటు చేసుకున్నా, సంబంధిత అధికారులపై తప్పనిసరిగా క్రమశిక్షణ చర్యలు తీసుకోబడతాయని జెసి పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ డిఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి జిల్లా సర్వే అధికారి విజయశాంతి సర్వే శాఖ డీఏవోలు డిఐఓ లు మండల సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## బోధనేతర కార్యక్రమాలను బహిష్కరిస్తున్నట్లు కలెక్టర్‌కు ఫ్యాప్టో వినతి

**పుట్టపర్తి (కల్చరల్), అక్టోబర్ 09, ప్రభాతవార్త**

బోధనేతర కార్యక్రమాలను బహిష్కరిస్తున్నామని ఫ్యాప్టో నాయకులు గురువారం కలెక్టర్ ను కలసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఫ్యాప్టో చైర్మన్ గజ్జల హరిప్రసాద్ రెడ్డి, సెక్రెటరీ జనరల్ గౌస్ లాజం, ఫ్యాప్టో కార్యవర్గ సభ్యులు ఆర్. చంద్ర, సుధాకర్, బడా హరిప్రసాద్ రెడ్డి, షమీవుల్లా లు మాట్లాడుతూ మితిమీరిన బోధనేతర కార్యక్రమాల వలన బోధనా సమయం హరించుకుపోతున్నదని, ఉపాధ్యాయులకు కూడా బోధనపై ఆసక్తి తగ్గిపోయే విధంగా బోధనేతర కార్యక్రమాలు పెరిగిపోయాయని తెలిపారు. బోధనేతర కార్యక్రమాలతో బోధనకు దూరం అవుతూ పిల్లలకు నాణ్యమైన విద్య అందించలేకపోతున్నామన్న ఆవేదన ఉపాధ్యాయుల్లో ఉన్నదని తెలిపారు. నిత్యం వివిధ రకాల యాప్ల నిర్వహణ, ఆన్లైన్ పనులతో తీవ్ర మానసిక ఒత్తిడిలో ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు. డిజిటల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు చేయాల్సిన ఆన్లైన్ పనులు ఉపాధ్యాయులతో చేయించడం ఏమిటని ప్రశ్నించారు. బోధనకు మాత్రమే పరిమితం అవ్వాల్సిన ఉపాధ్యాయులు బోధనేతర పనుల భారం మోయలేక సతమతమవుతుంటే సామర్థ్యాధార బోధనకు సమయం ఎక్కడుందని ప్రశ్నించారు. రాష్ట్ర ఫ్యాప్టోనిర్ణయంమేరకు అక్టోబర్ 10 నుండి ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజన పథకమునకు సంబంధించిన పనులు,మూల్యాంకనానికి సంబంధించి పరీక్షల నిర్వహణ తప్ప, మిగతా బోధనేతర పనులన్నీ బహిష్కరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ఏపీటీఎఫ్ ప్రధానకార్యదర్శి సురేంద్ర, వైయస్ఆర్టిఏ జిల్లాఅధ్యక్షులు పి.వి. రమణారెడ్డి, లక్ష్మీనారాయణ, రామకృష్ణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడు కే. శంకరయ్య ఔదార్యం.

**40 వేలు ఖర్చుపెట్టి పాఠశాల భవనానికి మరమ్మతులు.**

**కనగానపల్లి అక్టోబర్ 9 ప్రభాతవార్త**



పాఠశాల పై కప్పు ప్లాస్టింగ్ చేస్తున్న దృశ్యం.



దాత కే. శంకరయ్య

మండల పరిధిలోని ఎలక్కుంట్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు గత వైసిపి ప్రభుత్వ హాయంలో నాడు నేడు లో ఈ పాఠశాలకు 10 కాంపోనెంట్స్ రిపేరుకు గ్రాంట్ మంజూరు అయినప్పటికీ గ్రామస్తులు మరమ్మతులు వద్దని కొత్త బిల్డింగ్ కావాలని పట్టుపట్టడం తో మరమ్మత్తు పనులు జరుగలేదు. ఆ గ్రాంట్ ను గతంలోని డీఈవో ఆదేశాలమేరకు ఆ గ్రాంటును జిల్లా అకౌంట్ కి పంపడం జరిగింది. ప్రస్తుతం కే. శంకరయ్య అనే ఉపాధ్యాయుడు జూన్ లో ఈ పాఠశాలకు బదిలీ పైన చేరి విధులను నిర్వహిస్తున్నారు. పాఠశాల ప్రమాదకర స్థితి గమనించిన ఆయన ప్రత్యేక చొరవతో దాదాపు 40 వేలకు పైగా తన సొంత ఖర్చులతో పాఠశాల పై కప్పు అలాగే విద్యార్థులపై పెచ్చులు పడకుండా సిమెంట్ ప్లాస్టింగ్ చేయిస్తున్నారు. ఏ ప్రభుత్వ ఉద్యోగైన తన సొంత జీతం నుండి ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టరని అనుకుంటాము కానీ ఉపాధ్యాయుడు శంకరయ్య లాంటి ఉద్యోగి ఔదార్యం చూపి శిథిలావస్థలో ఉన్న స్కూలు పై కప్పు కింది భాగం పై భాగం సిమెంట్ తో 40 వేల రూపాయలు ఖర్చుపెట్టి మరమ్మతులు చేయించారు. తను బాగా కష్టపడి ఉద్యోగం సంపాదించి ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ జీతం తీసుకుంటున్నామని కనీసం మన ఇల్లు లాగా బాగా ఉండాలని తన దగ్గర చదువుకునే విద్యార్థులకు ప్రమాదం జరగకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో సొంత ఖర్చులతో స్కూలును బాగు చేయడం పట్ల గ్రామస్తులు తోటి ఉపాధ్యాయులు కె.శంకరయ్యను అభినందిస్తున్నారు.

## ఎస్సీ సెల్ జిల్లా స్థాయి సమావేశం విజయవంతం చేయండి

**గుమ్మఘట్ట అక్టోబర్ 09 ప్రభాత వార్త**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, రేపు ఉదయం 10:00 గంటలకు అనంతపురము లోని 4 వ పట్టణ పోలీస్ స్టేషన్ పక్కనున్న కన్వెన్షన్ హాల్ నందు ఎస్సీ సెల్ జిల్లా స్థాయి సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు ,మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు పార్లమెంట్ పరిశీలకులు బోరెడ్డి నరేష్ కుమార్ రెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాజీ మంత్రి సాకే శైలజనాథ్ ఎస్సీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మూరి కనకారావు అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తలు, ఎమ్మెల్సీలు మరియు ముఖ్య నాయకులు హాజరవుతారు కావున, రాయదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి సూచనల మేరకు, ఈ ముఖ్యమైన సమావేశానికి తప్పక హాజరై విజయవంతం చేయాలని వైఎస్సార్ ఎస్సీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బిటిపి గోవింద పిలుపునిచ్చారు.

